## 15

# మందలింపులు

## కొలొస్సయులకు 4:2-6

పౌలు, వ్యక్తిగత క్రైస్తవ ప్రవర్తన గూర్చి వ్రాసిన తరువాత (3:5–17), ఆయన సంఘములోని నానావిధ గుంపులకు చెందినవారికి ఆదేశములనిచ్చాడు (3:18–4:1). అటుతరువాత, ఆయన కొలొస్సీ సంఘమంతటిని సంబోధించాడు. ఆయన యొక్క తుది అభిప్రాయ వాక్యముల నుండి రెండు పాఠములు నేర్చుకొనవచ్చును: క్రైస్తవులు ప్రార్థించుట (4:2–4) వంటి నిర్మాణాత్మకమైన కార్యకలాపములను అభ్యసించవలెను మరియు క్రీస్తు నిమిత్తము ప్రత్యేక సేవలలో నిమగ్నము కావలెను, నశించినవారిని యేసు యొద్దకు నడిపించవలెను (4:5, 6).

### ప్రార్థించవలెను, ప్రత్యేకముగా పౌలు కొరకు ప్రార్థించవలెను (4:2–4)

**2-4ప్రార్థనయందు నిలుకడగా ఉండి కృతజ్ఞతగలవారై దానియందు మెలకువగా ఉండుడి. మరియు నేను బంధకములలో ఉంచబడుటకు కారణమైన క్రీస్తు మర్మమును గూర్చి నేను బోధింపవలసిన విధముగానే ఆ మర్మమును వెల్లడిపరచునట్లు వాక్యము చెప్పుటకు అనుకూలమైన సమయము దేవుడు దయచేయవలెనని మాకొరకు ప్రార్థించుడి.**

#### "ప్రార్థనయందు నిలుకడగా ఉండుము" (4:2–4)

ఆయన తన అనేక పత్రికలను దాదాపుగా ముగించుచున్నాడనగా, తన చదువరులు ప్రార్థనలో సమయము గడుపవలెనని[1] పౌలు వారిని ప్రోత్సాహించుచు, వారు ఆయనకు ప్రార్థించకొనవలెనని తరుచుగా వారిని మనవిచేశాడు.[2] ప్రార్థనయందు నిలుకడగా ఉండుడి (*proskartereō*) అని కొలొస్సయులకు, సెలవిచ్చాడు. *Proskartereō* ప్రార్థనలో ఉండవలసిన స్థిరత్వముతో (అపొస్తలుల కార్యములు 1:14; 2:42; 6:4; రోమీయులకు 12:12 చూడుము) లేక ఇతర కార్యకలాపములను శ్రద్ధగా చూచుకొనుటతో సంబంధముగలదై యున్నది (మార్కు 3:9; అపొస్తలుల కార్యములు 2:46, 8:13; 10:7; రోమీయులకు 13:6 చూడుము). వారు విసుకక లేదా అలయక నిత్యము ప్రార్థించుచుండవలెనని యేసు తన అనుచరులకు ఆదేశించాడు (లూకా 11:5–13; 18:1–8).

"ప్రార్థన" (*proseuchē*) అను పదము కృతాజ్ఞతాస్తుతుల కంటె యాచించు సందర్భములో అతి తరుచుగా వాడబడుచున్నది (మార్కు 9:29; 12:5; రోమీయులకు 1:10; 15:30; యాకోబు 5:17). కొలొస్సయిలో నుండిన క్రైస్తవులు పౌలు కొరకును, ఆయన తోటి జతపనివారి కొరకును దేవునికి ప్రార్థించువారును, విన్నపములు చేయువారునై యుండవలెను. విశ్వాసులు ఎడతెరిపిలేకుండా ప్రార్థించుట కొనసాగుచుండగా, ఆయన

పక్షముగా మనవులు చేయుట మానకూడదని, ఆయన ఇతర పత్రికలలో చదువరులను బ్రతిమలాడాడు (ఎఫెసీయులకు 6:18-20; 1 థెస్సలొనీయులకు 5:17, 25). అన్యోన్య సహవాస ప్రార్థనను పౌలు అతి ప్రాముఖ్యమైన అంశముగా పరిగణించాడు, ఏలయనగా ఆయన ఇతరులు కొరకు ఎడతెరిపిలేకుండా ప్రార్థించుచు, వారు కూడ ఆయన కొరకు ప్రార్థించవలెనని వారిని మనవి చేశాడు.

### "కృతాజ్ఞతగలవారై దానియందు మెలకువగా ఉండుడి" (4:2-4)

కొలొస్సయులు మెలకువ మరియు జాగరూకతగలవారై, అప్రమత్తముగా ఉండవలసివారై (*grēgoreō*) యుండిరి. సమస్త జనులు ఆయన రాకడ కొరకు సిద్ధపడినవారై యుండునట్లు వారు మెలుకువ కలిగియుండవలెనని యేసు కోరాడు (మత్తయి 24:42; 25:13; లూకా 12:37, 39). సహోదరులు శోధన లేక చెడు చేత జయింపబడకూడదనియు (1 కొరింథీయులకు 16:13; 1 థెస్సలొనీకయులకు 5:6) లేదా అబద్ధ బోధకుల చేత పెడదారి పట్టించబడకూడదనియు ఆశించాడు (అపొస్తలుల కార్యములు 20:31).[3] "మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థన చేయుడి ... ." అని యేసు గెత్సెమనే తోటలో పేతురు, యాకోబు మరియు యోహానుకు ఆదేశించాడు (మత్తయి 26:41).

అప్రమత్తముగా నుండవలెనను ఉత్తరపు జారీ చేయబడినదంటే, నిలుకడైన అపాయము పొంచియున్నదని ధ్వనించుచున్నది. మంచిని వ్యతిరేకించుటలో నిమగ్నమైయున్నవాడు దుష్టుడు, వాని సొంత అబద్ధములు మరియు వంచించు మార్గములు కలిగియున్నాడు (యోహాను 8:44; 2 కొరింథీయులకు 2:11; 11:3). క్రైస్తవులు అప్రమత్తముగా ఉండవలెను, ఏలయనగా అపవాది ఆధ్యాత్మిక, నైతిక, సిద్ధాంతపరమైన, శారీరక, సామాజిక, మనోరంజకమైన, మరియు ఆర్థిక సంబంధమైన అంశములలో విపత్కరమైన శోధనలను మనముందుంచును. ఏ నిమిషంలో కూడ మనము మన ప్రతిరక్షణ కవచమును ప్రక్కకు త్రిప్పి వానికి విరోధముగా జరుగుచుండు పోరాటములో అజాగ్రత్తగా ఉండకూడదు. దేవుడు క్రైస్తవులకు వారి కాపుదల నిమిత్తము ఆధ్యాత్మిక యుద్ధోపకరణమును సమకూర్చాడు, కానీ మనము పోరాటము నిమిత్తము దానిని ధరించుకొని, మెలకువతో ఉంటూ, ప్రార్థించుచు బలవంతులమై యుండవలెను (ఎఫెసీయులకు 6:10-18).

దాని యందు (*en autē*) అని పౌలు చెప్పినప్పుడు, ఆయన ప్రార్థనను ప్రస్తావించుచుండెను. కొలొస్సయులు అప్రమత్తముగా ఉండుటకు గల మార్గము ప్రార్థనలో ఎడతెరిపి లేకుండా కొనసాగుటయై యుండినది, నిద్రించ్చబడి అపవాది చేత జయింపబడు లోకము వలె ఉండుటకు ఇది తారతమ్యముగా నున్నది.

కృతజ్ఞత ధన్యవాదములు,లేక కృతాజ్ఞతాస్తులు గూర్చి పౌలు కొలొస్సీ పత్రికలో మందలించుట ఇది ఏడవసారి (చూడు 1:3, 12; 2:7; 3:15, 16, 17). **కృతజ్ఞతాస్తులతో** కూడిన వైఖరిని ఆయన ప్రార్థనతోగల సంబంధముతో తరుచుగా ముడిపెట్టాడు.

### "వాక్యము చెప్పుటకు అనుకూలమైన సమయము దేవుడు దయచేయవలెనని మా కొరకు ప్రార్థించుడి" (4:2-4)

**ప్రార్థించుడి** వర్తమాన కాలములో ఉన్నది, గనుక కొలొస్సయులు ఆయన కొరకును

ఆయనతో కూడ నున్న తోటి పనివారి కొరకును ప్రార్థించుట యను ప్రక్రియ ఎడతెరిపిలేకుండా కొనసాగుచుండవలెనని పౌలు ఆశించాడని అది సూచించుచున్నది. **మా కొరకు** అను పదమును ఆయన "నా కొరకు" అను సంపాదకీయ దృక్పథముతో వాడియుండవచ్చును, ఏలయనగా, సహోదరులు, "నేను బోధింపవలసిన విధముగానే బోధించునట్లు" (3 వచనము) "మేము చెప్పుటకు" (4 వచనము) ప్రార్థింపవలెనని రచించుట ద్వారా ఆయన కొనసాగించాడు. పౌలు మనస్సులో ఆయన తోటి సహచరులు సహితము ఉండియుందురు ఏలయనగా వారు కూడ బోధించుచుండి యుండవచ్చును. అలాగైతే, ఆయన మొత్తంమీద వారిని సహితము కలుపుకొనుచు (వచనాలు 3, 4), అటు తరువాత ఆయన గూర్చి ప్రత్యేకముగా కోరుచుండెను (వచనాలు 2-4).

కొలొస్సీలోని సహోదరులు మొత్తంపై అందరి కొరకు ప్రార్థింపవలెనని పౌలు వారిని బ్రతిమలాడుట మాత్రమే కాదు, కానీ వారు ప్రార్థించాల్సిన కొన్ని విషయాలను ఆయన నిర్దిష్టముగా పేర్కొన్నాడు. చెరసాలలో నుండి ఆయన విడిపింపబడునట్లు ఆయన కొరకు వారు ప్రార్థించవలెనని వారిని కోరలేదు, కానీ ఆ మర్మమును వెల్లడిపరచునట్లు వాక్యము చెప్పుటకు **అనుకూలమైన సమయము దేవుడు దయచేయవలెనని** ప్రార్థింపగోరాడు, ఇదే రూపకాలంకారమును పౌలు ఇతర వాక్యభాగములలో కూడ ఉపయోగించాడు (1 కొరింథీయులకు 16:9; 2 కొరింథీయులకు 2:12). "అనుకూలమైన సమయము" అని ఆయన చేయుచుండిన మనవి, దేవుని వాక్యము వెల్లడి పర్చుటకు కావలసియుండిన ఒక తరుణము గూర్చిన విన్నపమై యుండినది. అది ఒక ఇంటి యజమాని తన ఇంటిలోనికి ఒక అతిథిని ఆహ్వానించుటకు తన ఇంటి తలుపును తెరుచుట గూర్చి వాగ్రూపంగా నున్న చిత్రీకరణమై యున్నది. ఆయా స్థలములలో నుండిన యూదులు మరియు అన్యజనులు, పౌలు తన మిషనరీ ప్రయాణములలో వారికి సువార్త ప్రకటించుటకు ప్రయత్నించినప్పుడు వారి ఇంటి తలుపును దడాలున మూసివేశారు (అపొస్తలుల కార్యములు 13:50; 14:5, 6; 17:10, 13: 1 థెస్సలొనీకయులకు 2:14-16). ఏదిఏమైనా, పౌలు చెరసాలలో నున్నప్పుడు "ఏ ఆటంకమునులేక పూర్ణధైర్యముతో దేవుని రాజ్యమును గూర్చి ప్రకటించుచు, ప్రభువైన యేసు క్రీస్తును గూర్చిన సంగతులు బోధించుచుండినప్పుడు" వినుటకు ప్రజలు గుంపులుగా వచ్చారని లూకా రచించాడు (అపొస్తలుల కార్యములు 28:30, 31). పౌలు ఫిలిప్పీయులు ఈ విధంగా రాశాడు,

> సహోదరులారా, నాకు సంభవించినవి సువార్త మరి యెక్కువగా ప్రబలమగుటకే సమకూడెనని మీరు తెలిసికొనగోరుచున్నాను. ఏలయనగా నా బంధకములు క్రీస్తు నిమిత్తమే కలిగినవని ప్రేతోర్యమను సేనలోని వారి కందరిని తక్కినవారి కందరికిని స్పష్టమాయెను. మరియు సహోదరులైన వారిలో ఎక్కువ మంది నా బంధకముల మూలముగా ప్రభువునందు స్థిరవిశ్వాసము గలవారై, నిర్భయముగా దేవుని వాక్యము బోధించుటకు మరి విశేష ధైర్యము తెచ్చుకొనిరి (ఫిలిప్పీయులకు 1:12-14).

పౌలు తన ప్రతికూలతలో ఒక అనుకూలతను కనుగొన్నాడు. ఆయన తనను తాను "సంకెళ్లలో నున్న రాయబారి" అని పరిగణించుకొన్నాడు (ఎఫెసీయులకు 6:20).

పౌలు చెరసాలలో నుండి వ్రాసిన పత్రికలు ప్రపంచంపై చెప్పలేనంత ప్రభావం చూపించాయి, చూపించుచున్నాయి. ఆయన మొదటిసారి చెరసాలలో నున్నప్పుడు

ఎఫెసీయులకు, ఫిలిప్పీయులకు, కొలొస్సయులకు, మరియు ఫిలేమోను పత్రికలు వ్రాశాడు మరియు తిమోతికి వ్రాసిన రెండవ పత్రికను ఆయన రెండవసారి ఖైదీగా నున్నప్పుడు రచించాడు. శతాబ్దములు గడిచిన కొలది, పౌలు ఈ పత్రికల ద్వారా, యేసుక్రీస్తు విధానముల గూర్చి ప్రజలకు ఆదేశములనిచ్చుటకు కొనసాగుచునే యున్నాడు.

అటుతరువాత పౌలు వాక్యము (*logos*) గూర్చి ప్రస్తావించాడు. మాటలు ఒక సందేశమును వెల్లడిపర్చుటకు మంచి మాధ్యమములై యున్నవి. ఈ సందేశమును కలిగియున్న "మాట" వారి చెవినిబడినట్లయితే, అవిశ్వాసులు కూడ ఆ సందేశమును వినగలరు. నశించుచుండిన వారికి సందేశము నందించగలుగునట్లు పౌలు ఒక విశాలమున్నది (యోహాను 6:63; హెబ్రీయులకు 4:12).

- పాపము నుండి స్వతంత్రమునకు మూలమై యున్నది (యోహాను 8:32).
- పవిత్రీకరణమునకు మౌలికమై యున్నది (యోహాను 17:17).
- రక్షణ కలుగుజేయును (అపొస్తలుల కార్యములు 11:14).
- విశ్వాసమునకు మూలమై యున్నది (రోమీయులకు 10:17).
- ఆత్మను నిర్మలము చేయును (1 పేతురు 1:22).
- నూతన జన్మనిచ్చును (1 పేతురు 1:23).

దేవుని వాక్యమును గైకొనుచు దానికి లోబడువారు దాని చేత ఆశీర్వాదింపబడిన వారై యున్నారు. దేవుని వాక్యము అంగీకరించబడవలెను, కచ్చితముగా వ్యవహరింపబడవలెను, మరియు ప్రకటింపబడవలెను (1 థెస్సలొనీకయులకు 2:13; 2 తిమోతి 2:15; 4:2).

దేవుని వాక్యము ప్రటింపబడుటకు అందుబాటులో నుండు అవకాశములకై ద్వారములను తెరుచువాడు దేవుడే, కానీ ఆయన సందేశకులు దానిని ప్రకటించుటకు పూనుకొనవలెను. దేవుడు అన్యజనుల కొరకు విశ్వాస ద్వారములను తెరిచాడు (అపొస్తలుల కార్యములు 14:27); ఏదిఏమైనా, పౌలు మరియు బర్నబా దేవుడు తెరిచిన ద్వారముల గుండా వెళ్లుచు ఆయన రక్షణ సందేశమును ప్రకటించుటకు వారు ఆయన ప్రతినిధులై యుండిరి. ఆయన రక్షణ సందేశమును ప్రకటించుటకు అవకాశము అందుబాటులో ఉన్నదని చెప్పినప్పుడు, సందేశము అంగీకరింపబడునని అర్థము కాదు, ఏలయనగా సందేశమును విను శ్రోతలు దేవుని వాక్యమును అంగీకరించుటకు బాధ్యులు (అపొస్తులుల కార్యములు 13:46; 11:1; యాకోబు 1:21). అనేకులు పౌలు బోధను తృణీకరించారు (అపొస్తులుల కార్యములు 13:46 చూడుము).

**"నేను బంధకములలో ఉండుటకు కారణమైన, క్రీస్తు మర్మమును గూర్చి నేను బోధింపవలసిన విధముగానే ఆ మర్మమును వెల్లడిపరచునట్లు" (4:2-4)**

పౌలు కొలొస్సయులకు 1:26, 27లో వలెనే, ఒక మర్మము (*mustērion*), గూర్చి మాటలాడుచున్నాడు. పాత నిబంధనలో క్రీస్తును గూర్చిన ప్రత్యక్షత గోప్యముగా నుండిన ఒక మర్మమై యుండినది, కానీ క్రొత్త నిబంధనలో ఆ మర్మము బయలుపరచబడినది (రోమీయులకు 16:25, 26; ఎఫెసీయులకు 3:3-5; కొలొస్సయులకు 1:26పై వ్రాయబడిన చర్చను గమనించుము). "సువార్త మర్మమును ధైర్యముగా తెలియజేయుట" పౌలు లక్ష్యమై

యుండెను (ఎఫెసీయులకు 6:19).

క్రీస్తు మర్మమును గూర్చి ఆయన ప్రకటించినందు వలన, పౌలు చెరసాలపాలయ్యాడు. “చెరసాలలో వేయబడుట” అను మాటకు సంబంధించిన పదము, *deō,* యొక్క అక్షరార్థము “బంధింపబడి యుండుట.”[5] “దేవుని వాక్యము బంధింపబడి యుండలేదు” అని ఆయన వ్రాసినప్పుడు (2 తిమోతి 2:9) మరియు వివాహము చేసికొనిన స్త్రీ ధర్మశాస్త్ర నియమము ప్రకారము తన భర్తకు “బద్ధురాలై యున్నది” అని ఆయన చెప్పినప్పుడు (రోమీయులకు 7:2; 1 కొరింథీయులకు 7:27, 39) పౌలు ఈ పదమును ప్రయోగించాడు.

కొలొస్సీ పత్రికలో మరొక చోట, చెరసాలలో వేయబడుట వలన ఆయన అనుభవించిన శ్రమల గూర్చి పౌలు పరోక్షంగా పోల్చి చెప్పాడు (1:24; 4:7–9). ఆయన చెరసాలలో వేయబడుట లేదా ఫిలిప్పీయులకు 1:7, 13, 14, 17; కొలొస్సయులకు 4:18; 2 తిమోతి 2:9; ఫిలేమోను 10, 13లో “బంధకములు” (*desmos*) గూర్చి తెలియజెప్పాడు.

పౌలు రోమా పట్టణమునకు చేరుకొన్నప్పుడు, “తనకు కావలియున్న సైనికులతో కూడ ప్రత్యేకముగా ఉండుటకు” ఆయన కనీసము రెండు సంవత్సరముల వరకు అనుమతింపబడ్డాడు (అపొస్తలుల కార్యములు 28:16). ఆయన సంకెళ్లు వేయబడి యుంటూ (ఎఫెసీయులకు 6:20) సైనికుల చేత కాపలా కాయబడినప్పటికిని, తన సొంత వాడుక నిమిత్తము అద్దెకు తీసుకొనిన ఇల్లు ఆయనకుండినది. గనుక ప్రజలు ఆయనను సందర్శించుటకు ఆయన యొద్దకు స్వేచ్ఛగా వచ్చుచుండిరి (అపొస్తలుల కార్యములు 28:30, 31). ఇంత వరకు “మేము” అని సంబోధించుచుండిన పౌలు, ఈ వచనంలో అలా కాకుండా “నేను” అని పలుకుచున్నాడు. తన పరిస్థితికిని పేర్కొనబడిన ఇతరుల పరిస్థితికిని మధ్య నుండిన తారతమ్యమును విలక్షణముగా చూపించవలెనని ఆయన మనస్సులో ఉండిన తాత్పర్యమే ఇలా మాటలాడుటకు హేతువని కనిపించుచున్నది. పీటర్ టి. ఓబ్రయన్ ఇలా చెప్పుచున్నాడు, “తన మాటల్లో బహు వచనము నుండి ఏక వచనమునకు ఆయన చేయుచున్న మార్పు స్వతస్సిద్ధమైనదే ఏలయనగా ఆయన విషయములోను ఇతరుల విషయములోను సమష్టిగా సామాన్యమైనదై యుండిన సంగతి నుండి ఆయన తనకే అసాధారణమై యుండిన సంగతి వైపు తన దృష్టి మళ్లించాడు ... .”[6]

ఈ సమయంలో పౌలు రోమా పట్టణములోని చెరసాలలో ఉండెను ఏలయనగా ఆయనను చంపజూచుచుండిన యూదుల చేతులలో పడుట కంటే, కైసరుచేత తీర్పు తీర్చబడుటకు చెరసాలలో ఉండుటయే మేలు (అపొస్తలుల కార్యములు 25:1–3). రోమా ప్రభుత్వ కాపుదల గల నిర్బంధములో నుండునట్లు పౌలు కైసరుకు విన్నవించుకొన్నాడు (అపొస్తలుల కార్యములు 25:8–12). అతని విన్నపము గూర్చి ఆలోచించిన తదుపరి, ఆయన సంకెళ్లు వేయబడి, రోమా పట్టణమునకు పంపబడ్డాడు. రోమా పౌరుడుగా ఇది పౌలు యొక్క హక్కై యుండినది.

### “క్రీస్తు మర్మమును గూర్చి నేను బోధింపవలసిన విధముగానే ఆ మర్మమును వెల్లడిపరచునట్లు వాక్యము చెప్పుటకు” (4:2–4)

వారు ఆయన గూర్చి ప్రార్థనలు చేయుచుండినప్పుడు పేర్కొనుచుండిన మనవులలో రెండు విషయములు చేర్చవలెనని పౌలు కొలొస్సీ సహోదరులను మనవి చేశాడు: ఒకటి, ఆయన

దేవుని వాక్యమును ప్రకటించగలుగునట్లు దేవుడు ఆయనకు అవకాశములు కల్పించవలెను, రెండవదిగా, ఈ కార్యమును ఆయన అర్థపూర్ణముగాను, వినువారికి అర్థమగునట్లు ప్రకటించగలుగునట్లు దేవుడు సహాయము చేయవలెను. ఆయన తన సందేశములను ధైర్యముగాను, కృపాసహితముగాను, మరియు వివేకముతోను ప్రకటించునట్లు వారు ప్రార్థన చేయువలెనని పౌలు వారిని కోరలేదు; ముఖ్యంగా, ఆయన ఆందోళనంతా ఆయన ప్రకటించుచుండిన ప్రబోధములు ప్రజలందరికిని అర్థమగుట గూర్చినదై యుండెను.

గ్రీకులో ఒక్క పదమై యున్న (*phaneroō*), వెల్లడిపరచునట్లు అను మాట, 1:26లో "బయలుపరచెను" అనియు 3:4లో "ప్రత్యక్షపరచబడెను" అనియు అనువదింపబడిన అదే పదము నుండి వచ్చినది. ఆయన చేయుచుండిన ప్రబోధములను శ్రోతలు అర్థంచేసికొనునట్లు దేవుడు చేయవలెనని పౌలు కోరలేదు. ఏలయనగా తన బాధ్యత (సువార్త ప్రకటించుట) తనకుండినది, శ్రోతల బాధ్యత ప్రకటింపబడిన సువార్తను విని వాక్చాతుర్యములో కనుపర్చు నైపుణ్యముల చేత చెరగని ముద్రవేయవలెనని కోరుటకు బదులుగా, ఆయన తన భాష సరళమైనదిగాను, సులభముగా అవగాహన చేసికొనబడగలదిగాను ఉండవలెనని ఆయన ఆశించాడు (1 కొరింథీయులకు 2:1).

ఆయన బోధింప వలసిన [*dei*] విధముగానే బోధించవలెనని అపొస్తులుడైన పౌలు ఆశించాడు. ఈ వాంగ్మూలములో ఆవశ్యకత, కర్తవ్యము, అనివార్యమైన కార్యము, మరియు మార్చుటకు వీలుపడని అపేక్షితము గూర్చిన అభిప్రాయము కలిసియున్నది. *Dei* అను పదము తరుచుగా "తప్పనిసరైన" అని అనువదింపబడినది. (మత్తయి 23:23; 24:6; లూకా 2:49; 9:22; యోహాను 4:24; 12:34; అపొస్తలుల కార్యములు 4:12; 9:6.)

రక్షించగల శక్తి సువార్త సందేశములో నున్నది (అపొస్తలుల కార్యములు 11:14; రోమీయులకు 1:16) కానీ సందేశకునిలో లేదు. అట్లయినప్పటికిని, సందేశకుని జీవితము మరియు భాష ఆయన ప్రకటించుచున్న సందేశము అంగీకరింపబడుటకు ఆటంకముకానిదై యుండవలెను. సత్యము – అనురాగసహితంగాను, సరైన విధంగాను ప్రకటింపబడినది – నశించినవారిని రక్షించుటకు దేవుడు ఏర్పరచుకొనిన సాధనమై యున్నది.

## సంఘమునకు వెలుపటి వారి యెడల వివేకముతో నడుచుకొనుట (4:5, 6)

**5సమయము పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, సంఘమునకు వెలుపటి వారియెడల జ్ఞానము కలిగి నడుచుకొనుడి. 6ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్యవలెనో అది మీరు తెలిసికొనుటకై మీ సంభాషణ ఉప్పువేసినట్టు ఎల్లప్పుడు రుచిగలదిగాను కృపాసహితముగాను ఉండనియ్యుడి.**

క్రైస్తవ జీవితము మనము దేవునితోను సంఘముతోను కలిగియుండు సంబంధముల విషయములో మాత్రమే కాదు, కానీ లోకము యెదుట మనము ప్రదర్శించు మాదిరులలో సహితము ప్రాముఖ్యమైనదైయున్నది. వారు సంఘమునకు వెలుపటివారైన వారితో ఎలా నడుచుకొనవలెనో కొలొస్సయులకు పౌలు నాలుగు మార్గదర్శక సూత్రములనిచ్చాడు.

**“సంఘమునకు వెలుపటి వారి యెడల జ్ఞానము కలిగి నడుచుకొనుడి” (4:5)**

నడుచుకొనుడి (*peripateite*) అను పదమునకు “ప్రవర్తించుడి” అని మధ్యమ పురుషలో విధివాచక అర్థమై యున్నది (4:5; మత్తయి 4:18; 9:5; 1 యోహాను 1:6). *Peripateō* అను పదము ఒకరి నడవడికను, జీవనశైలిని లేక చర్యను కూడ ప్రతిబింబించును (మత్తయి 7:5; యోహాను 8:12; 11:9, 10; 12:35). పౌలు రచనలకు వెలువల ఈ క్రియా పదమునకు ఇతర అర్థములున్నవి, వాటిలో “ప్రవర్తించినవారు” (హెబ్రీయులకు 13:9) మరియు “తిరుగుచున్నాడు” (1 పేతురు 5:8) కూడ ఉన్నవి. *Peripateō* అను పదమునకు పౌలు ఎన్నడును అక్షరాలా కాళ్లతో నడుచుట అను అర్థముతో ప్రయోగించలేదు, కానీ ప్రవర్తన విషయములో ఒక అలంకారిక భాషగా ప్రయోగించాడు (కొలొస్సయులకు 1:9–12; 2:6, 7; 3:7; 4:5).

సంఘమునకు వెలుపటి వారితో లేక అవిశ్వాసులతో జ్ఞానముతో [*sophia*] ప్రవర్తించుట వలన కలుగు పరిణామములకు సంబంధించిన వివరాల లోనికి పౌలు వెళ్లలేదు. క్రీస్తు శరీరమను సంఘములో గాని, ఆయన శరీరము వెలుపల ఉన్నవారికి గాని అభ్యంతరము కలుగకుండనట్లు క్రైస్తవులు ప్రవర్తించవలసిన విధానముల గూర్చి పౌలు తన ఇతర పత్రికలలో చర్చించాడు (రోమీయులకు 14:1–21; 1 కొరింథీయులకు 8:8–13; 9:19–23; 10:31–33). “వెలుపటివారు” (*tous exō*) అనగా అక్షరాల “బయటనున్నవారు” అని అర్థము, క్రీస్తు శరీరమునకు బయట నున్నవారిని పౌలు భావించాడు. కొలొస్సయులు వీరితో సంబంధములు ఏర్పరచుకొనునప్పుడు వారికున్న జ్ఞానమును సద్వినియోగము చేసికొనవలెను. వారు అట్టి జ్ఞానమును దేవునిని విశ్వాసముతో అడుగుట ద్వారా (యాకోబు 1:5, 6) మరియు దేవుని గూర్చిన తెలివితో నింపబడియుండుట ద్వారా (కొలొస్సయులకు 1:9) పొందుకొనవచ్చును.

క్రైస్తవులను కొందరు ఆగ్రహముతో అసహ్యించుకొనుచు వారి యెడల నిర్దయతో ప్రవర్తించారు. “ఉదాహరణమునకు [క్రైస్తవులు] కంటికి కనబడుచుండిన దేవతలను సేవించలేదు గనుక నాస్తికులనియు, సామ్రాజ్య సామ్రాటు యొక్క చిత్రపటము ముందర ధూపము వేయలేదు గనుక దేశభక్తిలేనివారనియు, అవసరమునుబట్టి, వారి తరుచుగా తలుపులు మూసుకొని కూడుకొనుచుండిరి గనుక దుర్నీతిపరులనియు పిలువబడ్డారు.”[7]

“యూదులకైనను, గ్రీకుదేశస్థులకైనను, దేవుని సంఘమునకైనను అభ్యంతరము కలుగజేయకుడి” అని పౌలు క్రైస్తవులకు వ్రాశాడు (1 కొరింథీయులకు 10:32). వారి జీవితములు అతి జాగ్రత్తగా కొనసాగుచున్నవై, నైతికముగా అందమైనవై యుండవలెను. వారు “మూర్ఖమైన వక్రజనము మధ్య నిరపరాధులును, నిష్కలంకులును, అనింద్యులునైన దేవుని కుమారులగునట్లు సణుగులును సంశయమును మాని సమస్త కార్యములను చేయుచు, జీవ వాక్యమును చేతపట్టుకొని, జ్యోతులవలె కనబడవలసినవారై యుండిరి” (ఫిలిప్పీయులకు 2:14–16). వారి జీవితములో యేసు ప్రకాశవంతముగా ప్రకాశించునట్లు అనుమతించుట ద్వారా అంధకారమయమైన లోకములో వారు జ్యోతులై యుండవలెను (మత్తయి 5:14–16).

**“సమయము పోనియ్యక సద్వినియోగము చేసికొనుము” (4:5)**

ప్రవర్తన గూర్చి ఆయన తన మనస్సులో ఉండిన ఉద్ఘాటనా భావమును వివరించుచు, పౌలు ఒక పదమును సంతవీధిలో నుండి ఎరువుతెచ్చుకొన్నాడు. సద్వినియోగము చేసికొనుట

(*exagorazomenoi*), అను పదము ఎఫెసీయులకు 5:16లో ప్రయోగింపబడినట్లు గానే, "కొనుగోలుచేయుట" లేక అందుబాటులో నుండు ఒకే రకమైన వస్తువు యొక్క ప్రతి ఉత్పత్తిని కొనుగోలు చేయుట అనునది అక్షరార్థమై యున్నది. ఈ పదమునకు "విమోచించుట" అని కూడ అర్థమున్నది (గలతీయులకు 3:13; 4:5).

సమయము (*kairos*), లేక "తరుణము," కచ్చితమైన ఒక సమయమును సూచించుట లేదు. (గలతీయులకు 6:9, 10; 1 పేతురు 5:6), కానీ అది కొంత కాలమునకు అన్వయించును (1 కొరింథీయులకు 7:5, 29; 2 తిమోతి 4:3; 1 పేతురు 1:5). *Kairos* "సమయము" లేక "సమయములు" అని సర్వసాధారణంగా అగుపించు చున్నప్పటికిని అది "ఋతువులు" (అపొస్తలుల కార్యములు 14:17; గలతీయులకు 4:10) అనియు, "యుగములు" (అపొస్తలుల కార్యములు 1:7; 1 థెస్సలొనీకయులకు 5:1) అనియు అనువదింపబడినది.

"సమయమంతా కొనుగోలు చేయుచునే యుండుట" అనునది అక్షరార్థమై యున్నది. "నీకున్న సమయమును సానుకూలముగా సద్వినియోగము చేసికొనుట కొనసాగుచునే యుండుట" లేక "నీకున్న సమయమును సంపూర్ణముగా ఉపయోగించుట" అనునది మరొక అనువాదమై యున్నది. క్రైస్తవులు ఎప్పుడైనను పనిలేనివారుగా ఉండకూడదు, కానీ ప్రతి అవకాశమును యేసు కొరకు యోగ్యమైన సేవ నిమిత్తము ఒక సదవకాశముగా సద్వినియోగము చేసికొనవలెను.

ఎన్ని ఆటంకములు ఎదురగుచుండినప్పటికిని కొలొస్సయులు యేసునే సేవించుచుండవలెనని పౌలు ఆశించాడు. ప్రతి అవకాశములో ఒక కష్టము లేక అవరోధముంటుంది, కానీ ప్రతి కష్టములో లేక అవరోధములో ఒక అవకాశముంటుంది. కార్యాచరణకు భయశీలురును పిరికివారునైనవారు వారికి అందుబాటులోనుండు అవకాశములను సానుకూలపర్చుకొనునట్లు ప్రోత్సాహింపబడవలెను.

యేసు సమయమును గూర్చిన పట్టింపు, ధ్యాసతో దాని విలువ యొక్క ఎరుకగలవాడై యుండెను. "పగలున్నంతవరకు నన్ను పంపినవాని క్రియలు మనము చేయుచుండవలెను; రాత్రి వచ్చుచున్నది, అప్పుడెవడును పనిచేయడు" అని ఆయన తన శిష్యులకు తెలియ జెప్పాడు (యోహాను 9:4). యేసు ఎన్నడునూ ఆతురపడినవానివలె కనిపించకపోయినను, ఆయన ఎల్లప్పుడు యోగ్యమైన పనులలో నిమగ్నమైనవాడై యుండెను. ఆయన సమయమును ఎన్నడైనను వృథాచేయలేదు.

### "మీ సంభాషణ ఉప్పువేసినట్లు ఎల్లప్పుడు రుచిగలదిగాను, కృపాసహితముగాను ఉండనియ్యుడి" (4:6)

ఆ తరువాత, పౌలు సంభాషణ సంబంధమైన తన ఆందోళనను సంబోధించాడు. "మాట" అని అతి తరుచుగా అనువదింపబడు *logos,* కొలొస్సీ పత్రికలో మరి కొన్ని చోట్ల కూడ కనిపించుచున్నది (1:5, 25; 3:16, 17; 4:2-4). ఇచ్చట పౌలు సువార్త సందేశము గూర్చి ప్రస్తావించుటలేదు. ముఖ్యంగా, ఆయన, సమాచార సాధనములై యుంటున్న నోటి మాటలు గూర్చి, సందేశ సమాచారము ఇతరులకు అందించబడు సాధనములు గూర్చి భావించుచుండెను. దేవుని సందేశ సమాచారమును ఇతరులకు తెలియజెప్పుటకు సరైన మాటలు అత్యావశ్యమై యున్నవి.

క్రైస్తవుల నోటిమాటలు కృపాసహితమైనవై (*en chariti*). కృపయుండవలెనని పౌలు నిర్దిష్టముగా పేర్కొన్నాడు. *Charis* అను పదము "కృతాజ్ఞతగల" అని అర్థమిచ్చుచున్నప్పటికిని (3:16 చూడుము), నోటి మాటల్లో ఉండు విషయము మరియు విధానము గూర్చి పౌలు ఎక్కువగా ఆలోచించుచుండెనని అర్థమగుచున్నది. వారు రుచికరమైన సంభాషణను ఉపయోగించవలెననియు, వారి నోటి మాటల ద్వారా అందరు ఆకర్షితులై ఆహ్లాదము నొందుచుండు అనుభూతి పొందునట్లు వారు కృపాసహితముగా మాటలాడుచుండవలెననియు ఆయన వారిని బ్రతిమలాడుచుండెను. వారి నోటి మాటల సారము సత్యమై యుండెవలెను, వారు మాటలాడుచుండు విధానము ఇతరులకు అభ్యంతరము కలిగించని స్వరముతో కూడినదైయుండవలెను. వినువారికి మేలును కలిగించునట్లు వారు తమ హృదయములో నుండి వచ్చునని మరియు అందరికి అంగీకారమైన మాటలు ఉచ్చరించవలెను. ఎఫెసీయులు "ప్రేమ కలిగి సత్యము చెప్పుచు" సంభాషించుకొనుచుండవలెనని పౌలు వారికి తన ఆదేశముల నిచ్చినప్పుడు ఈ విషయమే ఆయన మనస్సులో ఉండియుండును (ఎఫెసీయులకు 4:15).

వినువారి మనస్సును గాయపరచని విధముగా కొలొస్సయులు మాటలాడవలెను. కొందరు సందేశమును బట్టియే అభ్యంతరపడుటకు అవకాశములుండినను, సందేషమునందించువాని నోటి మాటల ఎంపిక చేత వారు అభ్యంతర పరచబడకూడదు. ఈ సహోదరులు, నేటి క్రైస్తవులవలెనే, వారి సంభాషణలు అనాగరికతగలవై, అసభ్యకరమైనవై, అవినీతిమయమైనవై యుండకుండునట్లు చూచుకొనవలెను. అసహ్యమైన విషయములకు బదులుగా, వారు వినువారికి బుద్ధిచెప్పుచు వారికి జ్ఞానము కలిగించు నిర్మలమైన ఆలోచనలు పంచుకొనవలెను.

కొలొస్సయుల సంభాషణ ఉప్పు [*halas*] (ఉప్పు, కారం వగైరాలు వేసి తాలింపు) వేసినట్టు [*artuō*] రుచిగలదిగాను, చతురమైనదిగాను, మనోహరమైనదిగాను, మరియు అంగీకారమైన సుగంధముగలదిగాను ఉండవలెనని పౌలు ఆశించాడు, వారు కఠోరమైన, సహానుభూతిలేని, లేక దయలేని మాటలు ఉపయోగించకూడదు. ఉప్పు, ఆహారమునకు మంచి రుచినిచ్చు విధంగానే, శ్రోతలకు వీనుల విందుగా నుండునట్లు కొలొస్సయులు వారి సంభాషణలకు ఉప్పువేసినటువంటి రుచిని కలుపవలసియుండినది. ఆహారపదార్థములు పాడగుటను నిరోధించుటకు ఉప్పు, పరిరక్షించే పదార్థముగా కూడ వాడబడినదని సూచించుచూ, పౌలు ప్రయోగించిన వర్ణనాత్మకమైన పదజాలమునకు హెచ్. సి. జి. మౌల్ తన అంతర్దృష్టిని అదనంగా ఇచ్చాడు. పౌలు ఇలా వ్రాయుచున్నాడు, "వినువారికి మేలు కలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూల వచనమే పలుకుడి, గాని దుర్భాషయేదైనను మీ నోట రానియ్యకుడి" (ఎఫెసీయులకు 4:29). వారి సంభాషణలపై చల్లబడిన "ఉప్పు" వారి వ్యక్తీకరణములలోని మలినమును మరియు అశుభ్రతను తొలగించుచు, అదే సమయంలో "ఆహ్లాదకరమైన స్వరమునకు 'కమ్మని రుచిని' మరియు 'మెదడుకు మేతను' " చేర్చుట ద్వారా, వారి నోటిమాటల కృపాసహితమును అధికం చేయవలెను.[8]

**"ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తరమియ్యవలెనో అది మీరు తెలిసికొనుటకై" (4:6)**

ఇష్టము వచ్చినట్లు నోరు జారకుండా జాగ్రత్తతో కూడిన క్రైస్తవ సంభాషణలకు గల ప్రాముఖ్యతను పౌలు నొక్కివక్కాణించాడు. శ్రోతులకు సరైన సమయములో, అందించవలసిన

సరైన సందేశము, వినువారిపై సందేశము చూపించవలసిన ప్రభావము, వారు మాట లాడుచుండిన సత్యము యెడల వారికుండిన విశ్వసనీయత మొదలగు విషయాలను కొలొస్సయులు వారి మనస్సులో ఉంచుకొనవలసి యుండినది. సరైన ప్రజలకు, సరైన సమయానికి సరిపడు, సరైన ఉపదేశముతో కూడినవి, సరైన మాటలు వారి లక్ష్యమై యుండవలెను. ప్రతి క్రైస్తవుడు సౌవార్తీకరణములో సూటిగా కలుగజేసికొను ఒక సువార్తికుడు కానందునుబట్టి, ప్రతి ఒక్క విశ్వాసి, ప్రతి విధమైన ఏర్పాటులో, అర్థసహితంగాను, సవినయంగాను ప్రతిస్పందించుటకు సంసిద్ధులై యుండవలెను. “మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతివానికిని, సాత్వికముతోను భయముతోను, సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండుడి” అని పేతురు రచించాడు (1 పేతురు 3:15). ఇతరులతో నేర్పుతో కూడిన సంభాషణలు చేయునట్లు, వారి అనుభూతులను మరియు ఆసక్తులను అర్థంచేసికొనుటకు తీవ్రముగా ప్రయాసపడవలసియుండును. తెలిసికొనుట అని ఆయన చెప్పినప్పుడు, “ఏదో ఒక సాధనము ద్వారా సమాచారమును సంగ్రహించుకొనుట” అని అర్థమిచ్చు సుపరిచితమైన పదము *ginōskō*ను, పౌలు ప్రయోగించలేదు;[9] దానికి బదులుగా, “అనుభవించుట ద్వారా అర్థంచేసికొనుట” అని అర్థమిచ్చు *eidenai (oida* నుండి వచ్చిన పదము) ఉపయోగించాడు. వారు కృపాసహితమైన సంభాషణను అభ్యసించియున్నారు గనుక ప్రతి ఒక్కని యెడలను ఆమోద యోగ్యముగా ప్రతిస్పందించుటకు కొలొస్సయులు నేర్చుకొనవలసినవారై యుండిరి.

## అన్వయము

**కడపటి వ్యాఖ్యానములు (4:2–6)**

పౌలు తన ఉత్తరమును ముగించుచు, క్రీస్తును వెంబడించుటలోని ముఖ్యమైన కోణముల జాబితాకు తుదిమెరుగులు దిద్దాడు. మనము (1) మెలకువగా ఉంటూ ప్రార్థించవలెను, (2) ప్రేషితోద్యమ పరిచర్య చేయు పరిచర్య చేయు పరిచారకులను మన ప్రార్థన జాబితాలో కలుపుకొనవలెను, (3) క్రైస్తవేతరుల యెడల సరైన రీతిలో ప్రతిస్పందించవలెను, మరియు (4) ప్రతి నిత్యము ప్రయోజనకరమును సహాయకరమునైన సంభాషణలను ఉపయోగించుచుండవలెను.

*భయభక్తులతో కూడిన ప్రార్థనలు చేయుచు అప్రమత్తముగా ఉండుము.* పౌలు తన పత్రికలన్నిటి ద్వారా మనకు తెలియజేయుచు మనలను హెచ్చరించుచున్న విధంగా, మనము ప్రార్థనను ప్రథమ ప్రాధాన్యత గల అంశముగా చేసికొనవలెను. ఆయన వ్రాసిన ఈ చిన్న ఉత్తరములో ఐదు సార్లు, ఆరంభంలోను ముగింపులోను, ఆయన ప్రార్థన గూర్చి మాట లాడాడు (1:3, 9; 4:2, 3, 12).

మన దైనందిన కార్యక్రమముల కాలపట్టికలు అనేకమైన అల్ప ప్రాముఖ్యతగల అంశాలతో నిండియున్నవి గనుక మనము మోకాళ్లూని ప్రార్థన చేయుటకు మనకు సమయం “చాలదు” కాదు, కానీ సమయం లేదు. మొదటి శతాబ్దము నాటి ప్రజల జీవితములు నేటి ప్రజలు వలె అనవసరమైన అనేక విభిన్న జోక్యములతో చిందరవందరగా లేకుండినవి. వారు ప్రార్థన చేసికొనుటకు బహుశా ఈ ఆది కాల క్రైస్తవులకు అధిక సమయం మిగిలియుంటుంది,

అట్లయినను వారు తమ్మునుతాము ప్రార్థనకు యింకా అంకితము చేసికొనునట్లు ప్రోత్సాహింపవలసిన అవసరముండినది.

అంకితమై యుండుట అనగా, ఏదైన ఒక హేతువు లేక కార్యము నిమిత్తము మన సమయము నిచ్చుచు ప్రయాసపడుట యని అర్థము. ఉదా॥ మనము ఆటగాళ్ల జట్టులు, దూరదర్శిని కార్యక్రమములు, మరియు ఇతర వినోద కార్యక్రమములకు సంబంధించిన కార్యకలాపములకు అంకితమై యుండగలము. అయితే ఇటువంటి పనులలో దినమంతా గడిపిన తరువాత దినాంతమున మనమేమి చేసామని చూచుకొన్నట్లయితే, అవసరమైనవి ముఖ్యమైనవి సఫలికృతముగా చాలినంత సాధించినట్లు కనిపించదు.

మనలో అనేకమందితో ఉన్న సమస్య ఏమనగా ప్రార్థన చేసికొనుటకు మన యెదుటికి వచ్చు అవకాశములను మనము అణచి వేస్తుంటాము. దేవునితో మాటలాడుట నుండి మనలను నిరోధించు ధ్యాన భంగములను అనుమతిస్తుంటాము. మనము ప్రశస్తమైన సమయమును దేవునితో పంచుకొనకుండునట్లు ఈ ఆటంకములు అపవాది కలుగుజేయునవై యుండును. మన ప్రార్థనవకాశములు సమయమును అపహరించు అంశములు మనము ప్రక్కన పెట్టాల్సిన అనవసరమైన చిక్కులు నేడు భారములై యుండును (హెబ్రీయులకు 12:1).

మనము అప్రమత్తులమై యుండవలెను ఏలయనగా మనకు ఆటంకములు కలుగజేయవలెనని అపవాది అవిరామముగా అహర్నిశలు వెదుకుచునే యుండును (1 పేతురు 5:8). వాడు కలుగజేయు శోధనలకు మనలో ఏ ఒక్కరమైన మినహాయింపబడిన వారము కాము. వాడు యేసును శోధించాడు (మత్తయి 4:1) మరియు పేతురును గోధుమలను జల్లించినట్లు జల్లించవలెనని వెదకాడు (లూకా 22:31). "మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలుకువగా ఉండి ప్రార్థనచేయుడి" అని యేసు పేతురు, యాకోబు, మరియు యోహానుతో గెత్సేమనే తోటలో చెప్పాడు (మత్తయి 26:41).

*మిషనరీల కొరకు ప్రార్థనచేయుము.* ఆయన పక్షమున ప్రార్థించవలెనని పౌలు మనవి చేసాడు. ఏయే విషయాల గూర్చి ప్రార్థించుమని ఆయన అడిగాడో, ప్రార్థించుమని చెప్పని విషయాలు కూడ అంతే ప్రాముఖ్యమైనవై యున్నవి. ఆయన డబ్బు సంపాదించుకొనునట్లు, ఆయన సందేశములను అంగీకరించు ఆత్మలు అనుగ్రహింపబడునట్లు అనేక మంది మారుమనస్సుతో ప్రతిస్పందించుచు క్రీస్తునంగీకరించునట్లు, తన దైనందిన కార్యక్రమములు సుళువైనవిగా ఉండునట్లు, కష్టనష్టములు కలుగకుండునట్లు, సుఖమైన సౌకార్యములు లభించునట్లు, ధనవంతులకును పేరు ప్రతిష్ఠలుగల వారికిని లోబడునట్లు, సంఘములు పరువుతో కూడిన బృహత్ సంఘాలే యుండునట్లు, లేదా ఇతరమైన ఏ భౌతిక అనుకూలతయైనను అనుగ్రహింపబడునట్లు ప్రార్థించవలెనని ఆయన క్రీస్తునందలి సహోదర సహోదరీలను అడుగలేదు. దేవుని వాక్యము సవిస్తరముగా ప్రకటింపబడుటకు ద్వారములు తెరువబడునట్లు, క్రీస్తు మర్మమును పంచుకొనుటకు అనుకూలమైన సమయము సందర్భములు అనుగ్రహింపబడునట్లును, మరియు ఆయన స్పష్టముగా బోధించునట్లును దేవుడు తన కృపను అనుగ్రహించుట గూర్చి మాత్రమే కొలొస్సయులు ప్రార్థించవలెనని అడిగాడు. మనము మిషనరీల కొరకు ప్రార్థించునప్పుడు ఏయే విషయాల గూర్చి ప్రార్థించాలో, పౌలు చేసిన మనవి మనకొక మాదరిగా ఉంటున్నది.

"అనుకూలమైన సమయము" అనగా దేవుని వాక్యము ప్రకటించుటకు ఒక మంచి అవకాశమని పౌలు భావించుచున్నాడు. పౌలు తన మొదటి మిషనరీ ప్రయాణము ముగించుకొని తిరిగి వచ్చిన తరువాత, "అన్యజనులు విశ్వసించుటకు ఆయన (దేవుడు) ద్వారము తెరచెను" అని నివేదించాడు (అపొస్తలుల కార్యములు 14:27). కొరింథీయులకు వ్రాసినప్పుడు కూడ ఆయన ఇదే అలంకార భాషను ప్రయోగించాడు. ఆయన ఎఫెస్సులో ఉన్నప్పుడు (1 కొరింథీయులకు 16:9) మరియు త్రోయకు వచ్చినప్పుడు (2 కొరింథీయులకు 2:12) కార్యానుకూలమైన "మంచి సమయము" ప్రాప్తించినదని ఆయన పేర్కొన్నాడు.

ఆయన చేసిన మిషనరీ ప్రయాణములలో, కొన్ని స్థలములలో దేవుని వాక్యమును పౌలు యిక మీదట ప్రకటించలేకుండునట్లు, తరుచుగా ద్వారములు మూయబడి యుండినవని చెప్పుకొనవచ్చును (అపొస్తలుల కార్యములు 13:50; 17:5-10, 13). "అన్యజనులు రక్షణపొందుటకై వారితో మేము మాటలాడకుండ మమ్మును ఆటంకపరచుచుండిరి" అని ఆయన యూదులు గూర్చి వ్రాసాడు (1 థెస్సలొనీకయులకు 2:16). ఆయన ఈ విధంగా ఆటంకపరచబడకూడదు కానీ దేవుని వాక్యమును స్వేచ్ఛగా ప్రకటించు స్వతంత్రముండవలెనని పౌలు ఆశించాడు.

*క్రైస్తవేతరులతో సరైన రీతిలో ప్రవర్తించుచుండుము.* క్రీస్తును పోలిన జీవితముల నుండి మనకు అత్యంత బలమైన శక్తి కలుగును. మనము లోకమునకు ఉప్పై యున్నాము (మత్తయి 5:13), లోకమునకు వెలుగై యున్నాము, మరియు ఒక కొండమీద నుండు పట్టణము మరుగై యుండనేరదు (మత్తయి 5:14), మన చూట్టూర ఉన్నవారందరు చదువుచుండు పత్రికలమై యున్నాము (2 కొరింథీయులకు 3:2). మనము మన జీవితముల ద్వారా, ఒకరి యెడల ఒకరము కలిగియుండు ప్రేమ ద్వారా, మనము యేసు అనుచరులమని ప్రజలందరి యెదుట ప్రదర్శించగలము.

*వినువారికి మన సంభాషణ సహాయకరమైనదై యుండునట్లు నిర్ధారించుకొనుము.* ఉప్పు ఆహారము యొక్క రుచిని మెరుగుపరచు విధంగానే, మనము మాటలాడుచుండు తీరు ముఖ్యమై యున్నది. మనము ప్రేమ కలిగి ఒకరితో నొకరము సత్యమును చెప్పుకొనుచు (ఎఫెసీయులకు 4:15, 25) మరియు సొలొమోను యొక్క జ్ఞానయుక్తమైన ఆలోచనా సలహాను ఆలకించువలెను: "మృదువైన మాట క్రోధమును చల్లార్చును, నొప్పించు మాట కోపమును రేపును" (సామెతలు 15:1).

మన విశ్వాసమునకు సంబంధించి మనలను ప్రశ్నించువారందరికి సమాధానము చెప్పుటకు మనము సంసిద్ధులమై యుండవలెను. మనము "సాత్వికముతోను భయముతోను" సమాధాన మీయవలెను (1 పేతురు 3:15). "వినువారికి మేలు కలుగునట్లు అవసరమునుబట్టి క్షేమాభివృద్ధికరమైన అనుకూలవచనమే పలుకుడి గాని దుర్భాష యేదైనను మీ నోట రానియ్యకుడి" అని పౌలు ఎఫెసీయులకు వ్రాసాడు (ఎఫెసీయులకు 4:29).

క్రైస్తవులమైన మనము మన దృష్టిని ప్రార్థన మరియు మనము జీవించవలెనని యేసుక్రీస్తు ఆశించు రీతిలో జీవించుటపై కేంద్రీకరించవలెను.

**జ్యోతుల వలె జీవించుట (4:5, 6)**

*నశించుచున్నవారి యెడల క్రైస్తవులు జ్ఞానయుక్తముగా మెలగవలెను* (వచనము 5).

అంధకారమయమైన ఈ లోకములో మనము జ్యోతుల వలె వెలుగుచుండవలెను (ఫిలిప్పీయులకు 2:14-16). నశించువారు క్రైస్తవుల జీవితములను గమనించుచు యేసు మార్గములను నేర్చుకొనగలరు: వ్యాపారలావాదేవీలలో న్యాయముగాను, నిర్దయుల యెడల కృపాసహితముగాను, అవసరములో నున్నవారిని ఆదుకొనువారముగాను, సంభాషణలలో జాగ్రత్తపరులముగాను, హృదయశుద్ధిగలవారముగాను, మరియు మనము చేయుచుండు సమస్త విషయములలో క్రీస్తు వలె నుండుటయునై యున్నది (చూడు మత్తయి 5:13-16).

*క్రైస్తవులు ప్రతి అవకాశమును సద్వినియోగము చేసికొనవలెను* (వచనము 5). ఇతరులను మంచి వైపు మళ్లించగలుగునట్లు ప్రభావితము చేయగల అవకాశములను మనము పట్టించుకొనకుండా ఉండకపోవుటలో జాగ్రత్తపరులమై యుండుట మాత్రమే కాదు, కానీ నశించుచున్నవారిని క్రీస్తుకొరకు సంపాదించుకొను మార్గములను కూడ వెదకుచుండవలెను. క్రీస్తు నిమిత్తము ప్రతి ఒక్కరిని చేరుటకు లభించు అవకాశములు కొరకు పౌలు వెదుకుచుండెను (రోమీయులకు 1:13-15; 1 కొరింథీయులకు 9:19-23; 10:33). ఆయనను హతమార్చవలెనని యూదులు ప్రయత్నము చేసిన తరువాత కూడ, ఆయన గాయపరచబడి రక్తము కారుచుండిన సమయములో సహితము, ఆయన వారిని యేసుకొరకు సంపాదించగలుగునట్లు ఆయన వారితో మాటలాడుటకు అనుమతింపబడవలెనని కోరాడు (అపొస్తలుల కార్యములు 21:31, 36, 39).

*ఇతరుల యెడల క్రైస్తవులు ప్రతిస్పందించునప్పుడు వారి సంభాషణ కృపాసహితమైనదై యుండవలెను* (4:6). ఒకని నోటిమాటలు వాని హృదయములో నుండు విషయమును బయటపెట్టి వాని ఆలోచనలను బట్టబయలుచేయును (మత్తయి 12:34; 15:18, 19). మనము మన సంభాషణలలో సరైన మాటలు ఉపయోగించునట్లు, క్రైస్తవులు మాన్యమైన విషయములపై వారి మనస్సు నుంచవలెను (ఫిలిప్పీయులకు 4:8). ఉప్పువేసినట్టు రుచిగలదై జ్ఞానయుక్తముగా నున్న మన సంభాషణనుబట్టి మనము నలుగురికి సుపరిచితులమై యుండవలెను. మన నోటి మాటలు ప్రేమామయమైన మన హృదయంతరంగములో నుండి వచ్చును గనుక మన సంభాషణ వినువారికి ఆకర్షణీయమైనదై యుండును (ఎఫెసీయులకు 4:15).

---

సూచనలు

[1]రోమీయులకు 12:12; ఎఫెసీయులకు 6:18; ఫిలిప్పీయులకు 4:6; కొలొస్సయులకు 4:2; 1 థెస్సలొనీకయులకు 5:17. [2]రోమీయులకు 15:30-32; 2 కొరింథీయులకు 1:11; ఎఫెసీయులకు 6:19; కొలొస్సయులకు 4:3: 1 థెస్సలొనీకయులకు 5:25; 2 థెస్సలొనీకయులకు 3:1, 2; ఫిలేమోను 22. [3]ప్రకటన 3:2, 3; 16:15 కూడ చూడుము. [4]2 కొరింథీయులకు 1:11; ఎఫెసీయులకు 1:16; ఫిలిప్పీయులకు 1:3; 4:6; 1 థెస్సలొనీకయులకు 1:2; 5:17, 18; ఫిలేమోను 4 చూడుము. [5]ఈ పదము యొక్క రూపములు మత్తయి 12:29; 13:30; 14:3; 16:19; 18:18; 21:2; 22:13; 27:2; అపొస్తలుల కార్యములు 9:2, 14, 21; 12:6; 20:22; 21:11; 13, 33; 22:5, 29; 24:27లో కనిపించును. [6]Peter T. O'Brien, *Colossians, Philemon,* Word Biblical Commentary, vol. 44 (Waco, Tex: Word Books, 1982), 240. [7]William Hendriksen, *Exposition of Colossians and Philemon,* New Testament Commentary (Grand Rapids, Mich.: Baker Book House, 1964), 182. [8]H. C. G. Moule, *The Epistles to the Colossians and to Philemon,* The Cambridge Bible for Schools and Colleges (Cambridge: University Press, 1893; reprint, 1902), 136. [9]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other*

*Early Christian Literature,* 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 200.

---

## ... మనము "క్రీస్తు నందు" ఎలా ఉండగలము?

యేసుక్రీస్తు నందుండువాడు ఆయన యందు గల సకల ఆధ్యాత్మిక ఆశీర్వాదములను ఆనందంగా అనుభవించును. ఇది యథార్థమైన విషయము కాబట్టి, రెండు ముఖ్యమైన ప్రశ్నలకు సమాధానమీయబడవలెను. మొదటిది, "ఒకడు యేసుక్రీస్తు లోనికి ఎలా ప్రవేశించును?" ఈ ప్రశ్నకు పౌలు ఇచ్చుచున్న సమాధానమేమనగా, "క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మముపొందిన మనమందరము ఆయన మరణము లోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా?" (రోమీయులకు 6:3); "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరును క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీయులకు 3:27). బాప్తిస్మము పొందినవారు మొదట సువార్త వినవలెను (యోహాను 6:45), విన్న సువార్తను నమ్మవలెను (మార్కు 16:15, 16), మారుమనస్సు నొందవలెను (అపొస్తలుల కార్యములు 2:38), యేసు, ప్రభువని ఒప్పుకొనవలెను (అపొస్తలుల కార్యములు 8:37; రోమీయులకు 10:9, 10). రెండవ ప్రశ్న, "బాప్తిస్మము పొందినవాడు ఇంకను క్రీస్తునందున్నాడని ఎలా తెలిసికొనగలడు?" ఈ ప్రశ్నకు యోహాను రచనలు సమాధానమచ్చుచున్నవి: "ఆయన వాక్యము ఎవడు గైకొనునో, వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమైయెను. మనమాయమయందున్నామని దీనివలన తెలిసికొనుచున్నాము" (1 యోహాను 2:5, 6). "ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయన యందు నిలిచియుండును, ఆయన వానియందు నిలిచియుండును" (1 యోహాను 3:24).

ఈ జీవితములో ఒకడు కలిగియుండగల అత్యంత ప్రాముఖ్యమైన సంబంధము క్రీస్తులోను క్రీస్తుతోను ఉండుటయై యున్నది. ఈ ఆధ్యాత్మిక అనుబంధ సంబంధంతో ఇతరమైన సంబంధములలో ఏదియును సాటిరాదు. క్రీస్తునందుండువాడు బహుగా ఫలించును (యోహాను 15:5). ఫలించని క్రైస్తవుడు తొలగింపబడును, క్రీస్తునందుండనివాడు అగ్నిలోనికి పారవేయబడును (యోహాను 15:2, 6). ఇదే సంభవించినట్లయితే, వాడు క్రీస్తునందున్న నిత్యజీవమును పోగొట్టుకొన్నాడనునది దాని అర్థమై యుండును (1 యోహాను 5:11).